పూటకో పార్టీ మారే నాయకులను నమ్మొద్దు

బీఆర్ఎస్ పార్టీకి సబ్బండ వర్గాల సంపూర్ణ మద్దతు: అభ్యర్థి లాస్య నందిత

మారేడ్‌పల్లి/కంటోన్మెంట్/బొల్లారం, నవంబర్ 15: కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీకి సబ్బండ వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత తెలిపారు. బుధవారం కంటోన్మెంట్ నాలుగో వార్డులోని మహ్మదీ కాలనీ, సామ్రాట్ కాలనీ, రాజలింగం గార్డెన్‌కు చెందిన పలువురు మత, కాలనీ పెద్దలు, ప్రముఖులతో బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వారికి వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరగా...పలువురు కాలనీ, మత పెద్దలు, ప్రముఖులు, కాలనీ సంఘాల ప్రతినిధులు ముక్త కంఠంతో గులాబీకి సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థు జి. లాస్యనందిత మాట్లాడుతూ....బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందకొచ్చి తమకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రోజుకో పార్టీ, పూటకో జెండా మార్చే పార్టీలను నమ్మేది లేదన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం దివంగత ఎమ్మెల్యే సాయన్న ఎంతో కృషి చేశారని, గతంలో దివంగత ఎమ్మెల్యే సాయన్నను ఎలా గెలిపించారో అదేవిధంగా తనను కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ బోర్డు సభ్యురాలు నళని కిరణ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ నాలుగో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందితకు పూల బోకెను అందజేసి మద్దతు తెలుపుతున్న కాలనీ వాసులు, పలువురు ప్రముఖులు

ఐదో వార్డులో...

కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందితకు మద్దతుగా ఐదో వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు గార్డెన్, ఇంద్రపురి కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తు కు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్యనందితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెంటా శ్రీహరి, శర్వీన్, రవి, రాజు, శ్రీను, యాదగిరి, అశోక్, మహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లాస్యను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి అరుణ ఎన్‌క్లేవ్,సూర్య ఎన్‌క్లేవ్ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా బుధవారం ఏడో వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు తేజ్‌పాల్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ సంక్షేమ పాలనను వివరిస్తూ..ఓట్లు అభ్యర్థించారు.దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు తేజ్‌పాల్,వీరమణి,మేరీ,కురుమయ్య,మిథున్,శాంతమూర్తి పాల్గొన్నారు.

కంటోన్మెంట్ నాలుగో వార్డులో ముస్లింలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి జి. లాస్యనందిత, మాజీ బోర్డు సభ్యురాలు నళిని

ఇంద్రపురి కాలనీలోలాస్యనందితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు కిరణ్ కుమార్, పెంటా శ్రీహరి, తదితరులు..

మూడో వార్డు మడ్‌ఫోర్డ్ అంబేద్కర్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బోర్డు మాజీ సభ్యురాలు అనితాప్రభాకర్

శ్రీరామ్‌నగర్‌లో గడపగడపకు వెళ్లి కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బోర్డు మాజీ సభ్యురాలు అనితాప్రభాకర్

తిరుమలగిరి ఎస్సీకాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా వార్డు అధ్యక్షుడు తేజ్‌పాల్ తదితరులు

లాల్‌బజార్ చిన్న కమేళాలో ఎన్నికల ప్రచారంలో .. బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యాం కుమార్

కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్‌దే గెలుపు

ముప్పిడి గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ అభ్యర్థి

కంటోన్మెంట్, నవంబర్ 15: కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన బాలంరాయికి చెందిన ముప్పిడి గోపాల్‌ను బుధవారం ఆయన నివాసంలో లాస్యనందిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముప్పిడి గోపాల్ వంటి సీనియర్ నాయకుడు బీఆర్ఎస్‌లో చేరడంతో పాటు తనకు అండగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ప్రతిపక్షాలకు కంటోన్మెంట్‌లో చోటు లేదని, రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్, శ్రీరాములు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన టీడీపీ నాయకుడు ముప్పిడి గోపాల్‌తో సమావేశమైన బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

డాక్టర్ బాలకృష్ణయ్య ఆశయాలు అనుసరణీయం

డాక్టర్ బాలకృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శివ ముదిరాజ్ తదితరులు

ఖైరతాబాద్, నవంబర్ 15 : ప్రజా నేత, సామాజికవేత్త, స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఎమ్మెల్యే దివంగత డాక్టర్ బాలకృష్ణయ్య ఆశయాలు అనుసరణీయమని ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షులు శివ ముదిరాజ్ అన్నారు. డాక్టర్ బాలకృష్ణయ్య జయంతి సందర్భంగా బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బాలకృష్ణ విశేష కృషి చేశారన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసే మెడికల్ కాలేజీకు ఆయన నామకరణం చేయాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ, ఇషాంత్, ఆంజనేయులు, ఘు, నాగరాజ్, శంకర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

సదరు ఉత్సవాల్లో ఐదు సెల్‌ఫోన్లు చోరీ

హిమాయత్‌నగర్,నవంబర్15: సదర్ ఉత్సవాలను వీక్షించేందుకు వచ్చిన పలువురి సెల్‌ఫోన్లు చోరికి గురైన ఘటన నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.డీఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి నారాయణ గూడలోని వైఎంసీఏ చౌరస్తాలో జరిగిన సదరు ఉత్సవాలను వీక్షించేందుకు అధిక సంఖ్యల్లో ప్రజలు తరలించారు. దీంతో జనం రద్దీగా ఉన్న ప్రాంతాలలో దుండగులు ఐదు సెల్‌ఫోన్లను తస్కరించారు. బాధితులు ఆందోళన చెంది చోరీకి గురైనట్లు గుర్తించి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సెల్‌ఫోన్లను చోరీ చేసిన నిందితులను పట్టుకునేందుకు సదరు ఉత్సవాల ప్రాంతాల్లో ఉన్న సీసీ పుటేజీలను పరిశీలిస్తూ గాలింపు చర్యలు చేపట్టినట్లు నాగార్జున తెలిపారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

ఎన్నికల ప్రచారంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, నవంబర్ 15 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. సోమాజిగూడలోని జయగార్డెన్స్‌లో డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, శ్రేణులు, స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సతీమణి దానం అనితతో కలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పాటు వితంతు, ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ వనం సంగీత యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె. ప్రసన్న రామ్మూర్తి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డి, నాయకులు సలావుద్దీన్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీనారాయణమ్మ, మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉమానగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఉపాధ్యక్షురాలు నాగమణి తదితరులు